



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 26 జూన్ 2025 పేజీలు 11


# హైకోర్టు తీర్పుతో... స్థానిక ఎన్నికలకు గ్రహణం వీడినట్లేనో..!

▶▶ 2024 ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి 16నెలలుగా ప్రత్యేకాధికారుల పాలనలో జి.పిలు

▶▶ మాడ్గుల మండలంలో 34 జి.పిలు, 302 వార్డులు, 44వేల 51 మంది ఓటర్లు ▶▶ ఒక జడ్‌పిటిసి, 14 ఎంపిటిసి స్థానాలు, 85 పోలింగ్ కేంద్రాలు ▶▶ 90 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు తీర్పుతో పల్లెల్లో ఊపందుకుంటున్న పంచాయతి ఎన్నికల సందడి




మాడ్గుల మండల పరిషత్ కార్యాలయ సముదాయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 25):
గ్రామపంచాయతి సర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవీకాలం ముగిసి 16 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. గ్రామ పంచాయతిలకు తిరిగి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న విషయమై రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం గాని ఎలాంటి అధికారిక ప్రకటన వెలువరించకపోవడంతో స్థానిక బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహులు మొదలు ప్రజలంతా రకరకాల ఊహాగానాలు, ప్రచారాలతో అయోమయానికి గురయ్యారు. కాగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు బీసిల రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతూ కేంద్రం ఆమోదానికి పంపిన విషయం విధితమే. ఈనేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం రాబోవు 90 రోజుల్లో తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని బుధవారం హైకోర్టు తీర్పు వెలువరించడంతో మిగతా 2లో



పాలకవర్గం లేక బోసిపోయిన కలకొండ గ్రామపంచాయతి కార్యాలయం

## ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడిచిన

# ఘనత కాంగ్రెస్ పార్టీది

▶▶ 1975లో అత్యవసర పరిస్థితి విధించి ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది కాంగ్రెస్ ▶▶ సంవిధాన్ బచావో అనే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు ▶▶ మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు ▶▶ కుల్కచర్లలో సంవిధాన్ హత్య దివాస్




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 25): దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 50 ఏళ్లు పూర్తి కావడంతో కేంద్ర ప్రభుత్వం బుధవారం దేశవ్యాప్తంగా అవగాహన కల్పించాలని ఉద్దేశంతో కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయ్ చంద్ర ఫంక్షన్ హాల్లో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు... 1975 జూన్ 25న అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. మిగతా 3లో

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి

▶▶ అబ్దుల్లాపూర్‌మెట్‌లోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు ▶▶ హాజరైన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-25) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మిగతా 2లో

### పేదల సొంత ఇంటి కలను

## నెరవేర్చే దిశగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 25): పేద కుటుంబానికి స్వంత ఇంటి కలను నెరవేర్చే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 3లో

### రైతు భరోసా నిధులతో

## రైతుల ముఖాల్లో చిరునవ్వు

**- కలెక్టర్ మను చౌదరి ... మేడ్చల్ జిల్లా రైతులకు రూ.23.49 కోట్లు జమ - 24,978 మందికి లబ్ధి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 25): రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమవుతుండటంతో వారి ముఖాల్లో ఆనందం మిగతా 3లో

# హైకోర్టు తీర్పుతో... స్థానిక ఎన్నికలకు గ్రహణం వీడినట్లేనో..!

**మొదటిపేజీ తరువాయి...** స్థానిక ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆశావాహుల్లో ఎనలేని ఆనందం నెలకొని సర్పంచ్ బరిలో నిలిచేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేసేపనిలో నిమగ్నమవుతున్నారు.

రిజర్వేషన్లపై కొనసాగుతున్న ఉత్కంఠ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 2018 నూతన పంచాయతి రాజ్ చట్టం ప్రకారం స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ప్రతి రెండు టర్మ్‌ల (10యేండ్లు)కు ఒకమారు మార్చేలా చట్టంలో పొందుపర్చగా ఒక టర్మ్ మాత్రమే పూర్తయింది. దీంతో తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే చట్టాన్ని అమలుచేస్తుందా లేక రిజర్వేషన్లు మార్చనుందా అన్న ఉత్కంఠ అటు ఆశావాహులతో పాటు స్థానికుల్లో నెలకొంది. బిసిల రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ఆమోదానికి పంపినప్పటికి ఇప్పట్లో కేంద్ర ఆమోదం లభించకపోవచ్చన్న ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో కులగణన సైతం పూర్తిచేసినప్పటికి వివరాలు బయటికి పొక్కనీయకపోవడంతో 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. ఈనేపథ్యంలో గడిచిన 14యేండ్ల కాలంగా మండల జనాభా ప్రస్తుతమున్నదానికంటే పెద్దమొత్తంలో పెరిగే అవకాశాలున్నాయి. కులగణనపై ప్రభుత్వం నుండి స్పష్టత రాకపోవడంతో పాత రిజర్వేషన్లనే అమలుచేయవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లపై కేంద్రం నుండి ఆమోదం సకాలంలో లభించని పక్షంలో తమ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి బిసి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తె లిపిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో స్థానికంలో కాంగ్రెస్ బీసిలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు అమలుచేస్తే బీజెపి, బిఆర్ఎస్‌లతో పాటు ఇతర పార్టీలు కూడ ఇదే కోవలో ముందుకు సాగుతాయా లేక బీసి సంఘాలతో కలిసి పెంచిన రిజర్వేషన్ల అమలుకు ఉద్యమిస్తాయా అన్నది వేచిచూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

మండలంలో మొదలైన పంచాయతి సందడి

మాడ్గుల మండలంలో 44వేల 51 మంది ఓటర్లు, 34 గ్రామపంచాయతిలు, 302 జి.పి వార్డులతో పాటు ఒక జడ్పిటిసి, 14 ఎంపిటిసి స్థానాలకు 85 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా సరే తాము సిద్ధంగా ఉన్నామన్నట్లు మండల అధికారులు ఇప్పటికే వార్డుల విభజన పూర్తిచేశారు. బుధవారం వెలువడిన హైకోర్టు తీర్పు నేపథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతిలలో స్థానిక ఎన్నికల సందడి వాతావరణం నెలకొంది. స్థానిక ఎన్నికల బరిలో సర్పంచ్‌లు, వార్డుసభ్యులు మొదలు, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు పోటిచేసేందుకు సంసిద్ధులై ఉన్న అనేకమంది ఆశావాహులు ప్రధానంగా సర్పంచ్ బరిలో నిలువాలనుకుంటున్నవారు స్థానికంగా ఉన్న ఓటర్లను రకరకాల ప్రలోభాలతో మచ్చికచేసుకునే పనిలో బిజీ బిజీగా మారారు.

ప్రత్యేక అధికారుల పాలనకు మంగళం పలికి ప్రజాప్రతినిధులు కొలువుదీరేరో..!

2024 ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినప్పటి నుండి నేటి వరకు మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలలో ప్రత్యేక అధికారులు, పంచాయతి కార్యదర్శుల పాలన కొనసాగుతున్నది. ప్రత్యేక అధికారులుగా ఉన్న ప్రభుత్వశాఖల అధికారులు ఇటు తమశాఖ పరిధిలోని బాధ్యతలు నెరవేరుస్తూనే జి.పిల్లో ప్రజలకు అవసరమైన మౌళికవసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి అధనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ యేడాది సెప్టెంబర్‌లోగా గ్రామపంచాయతిలకు ఎన్నికలు నిర్వహించాలంటూ బుధవారం హైకోర్టు వెలువరించిన తీర్పును ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తే గ్రామపంచాయతిలలో ప్రత్యేక అధికారుల పాలనకు మంగళం పలికి తొందరలోనే జి.పిల్లో ప్రజాప్రతినిధులు కొలువుదీరవచ్చని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి





**మొదటిపేజీ తరువాయి...** అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలలోని అబ్దుల్లాపూర్‌మెట్, కవాడుపల్లి, బండరావిరాల, చిన్నరావిరాల, బాటసింగారం, జాఫర్‌గూడ, ఇనాంగూడ, లష్కర్‌గూడ గ్రామాల్లో బుధవారం స్థానిక నాయకులతో కలిసి వివిద అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో ప్రగతికి బాటలు వేస్తామన్నారు. నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకువచ్చేలా పాటు పడుతున్నామన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయించేలా సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని గెలిచాక అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించేలా ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకొని అభివృద్దిలో దూసుకుపోతున్నామన్నారు. నియోజ కవర్గానికి పెద్ద మొత్తంలో పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రానున్న మూడున్నర సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. స్థానిక ప్రజా పాలనను గాడిలో పడేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే స్థానిక ఎన్నికల నిర్వాహణకు కసరత్తు చేస్తుందని అన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం రాష్ట్రంలో 9 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. అప్పులు తీర్చుకుంటూ తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సిన భాధ్యత తమ ప్రభుత్వం పై ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతుందన్నారు. రాజీవ్ యువవికాస్ ద్వారా పేద యువతకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఆసరా ఫించన్లు దశల వారిగా అందజేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కొలను శ్రీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బింగి దేవదాస్ గౌడ్, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిద శాఖల అధికారులు, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# గాయత్రీ నగర్ చౌరస్తాలో రంబుల్ స్టిక్స్ వేసి, సిగ్నల్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ డీసీపీకి వినతి

▶▶ కాలనీస్ అసోసియేషన్ ఫెడరేషన్ సమస్యలపై శ్రద్ధ

▶▶ ఫెడరేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు ప్రజలకు అండ




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 25): గాయత్రి నగర్ చౌరస్తా దగ్గర ట్రాఫిక్ విపరీతంగా పెరగడం వలన పిల్లలు, మహిళలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని రంబుల్ స్టిక్స్ వేసి, సిగ్నల్ ఏర్పాటు చేయాలని ఫెడరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు డిసిపికి వినతి పత్రం సమర్పించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గాయత్రీ నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ విపరీతంగా పెరగడం వలన పిల్లలు, విద్యార్థులు మహిళలు, పాదచారులకు రోడ్డు దాటడం చాలా ఇబ్బంది అవుతున్నది, తరచుగా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని కాలనీస్ అసోసియేషన్ ఫెడరేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి తోపాటు ప్రధాన కార్యదర్శి వంటేరు నరసింహ రెడ్డి ట్రాఫిక్ డిసిపిని కలిసి ట్రాఫిక్ సమస్యలపై మెమొరాండం సమర్పణ చేశారు. ప్రమాదాలను నివారించాలని లేదా ఎస్క లెటర్ తో కూడిన ఫూట్ ఓవర్ బ్రిడ్జి వెయ్యాలని వినేత్పత్రంలో తెలిపారు. డిసిపి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి రంబుల్ స్టిక్స్ వెంటనే ఏర్పాటు చేస్తానని, ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రపోజల్ పెట్టి అప్రూవ్ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ట్రెజర్ ప్రేమ్చందర్ రెడ్డి, పలువురు సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# చందిప్ప మరకత శివాలయాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 25) చంద్రప్ప గ్రామంలోని మరకత శివాలయాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కోడలు సుహాసిని అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో ఉన్న మరకత శివాలయాన్ని ఆమె కుటుంబ సభ్యులతో దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు ఆలయ పూజారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరగత శివాలయాన్ని దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. మరకత శివాలయాలు లక్షల్లో ఒక ఆలయం ఉంటుందని, ఇది మన నగరానికి దగ్గర ఉండడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, ప్రధాన అర్చకులు శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 25) మండల పరిధిలోని రాముసుంతల, పెద్దతండా, చిన్న తండా, కోనాపూర్ గెట్ తండా లో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామాలలోని 16 మంది గర్భిణీ లకు మెడికల్ కిట్లను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేద, మధ్యతరగతి, వర్గాలకు చెందిన గర్భిణీల ఇబ్బందులను గుర్తించి మెడికల్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు గడప గడపకు అందించేందుకు కృషి చేస్తామనివారు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ లు ఉప్పల వెంకటేష్ కు వారుకృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్, కోనాపూర్ మాజీ ఓఇబిఇ సరిత పంతు నాయక్, మాజీ ఉపసర్పంచ్,కోనాపూర్ ఃఖీఖి పార్టీ నాయకులు సురిగిమల్ల శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమల నాయక్,హమ్లా నాయక్, ధనరాజ్,రవి, రాజేందర్,నర్ర యాదయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, దర్జీ, గౌరీ, రోహిణి, సంతోష,అంగన్వాడీ టీచర్ అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 25) : శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కో.ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నీరటి తన్విరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో భాగంగా 200 యూనిట్ల కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ రాబోయే రోజులలో చెప్పిన గ్యారెంటీలన్నీ అమలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ... రైతులందరికీ పంటసాయం కింద రైతు భరోసా ఇచ్చిన సందర్భంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల మాజీ ఎంపీటీసీలు గుడాల కృష్ణయ్య గౌడ్, కొడావత్.రవీందర్ నాయక్, కోఆపరేటివ్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, కోటేష్ గౌడ్, ఉమ్లా నాయక్, జూకల్ శ్రీనివాస్ రెడ్డి, సత్యానంద్, తుప్పర అశోక్, డైరెక్టర్ రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**మొదటిపేజీ తరువాయి...** మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎంపీడీఓ లు అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.... ఇప్పటి వరకు ఎన్ని గ్రౌండింగ్ అయి నవి, ఎన్ని మర్కవుట్ అయినవి, ఎప్పటివరకు పూర్తి చేస్తారని అన్ని మండలాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కు సంబందించి మొదటి విడత, రెండవ విడత లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను అధికారులు జాగ్రతగా పరిశీలించి మొదటి విడత మరియు రెండవ విడత లో మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు 75 శాతము పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందిన వాటిని 75 శాతం గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. ఇంటి నిర్మాణం 600 చదరపు గజాల లోపు ఉండాలనే విషయాన్ని లబ్ధిదారులకు సూచిస్తూ అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ లు అందుబాటులో ఉండాలి. ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మిగిలిపోయిన మరమత్తు పనులను త్వరలో పూర్తి అయ్యేలా ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన పాఠశాలల్లో మరమ్మతు పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కు ఉన్న లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగాఎన్ ఆర్ ఇ జిఎస్ పనులపై సమీక్షించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిఆర్డిఏ శ్రీనివాస్, డిపిఒ జయసుధ, డిఎం అండ్ ఎచ్ ఒ వెంకటరావణ, అన్ని మండలాల ఎంపీ డిఓలు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడిచిన ఘనత కాంగ్రెస్ పార్టీది

**మొదటిపేజీ తరువాయి...** మీడియా గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను సంవిధాన్ హత్యాదివస్ గా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎమర్జెన్సీలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తు చేసుకునే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నాటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణగదొక్కి ఎలాంటి పాలన సాగించిందో ఈ సంవిధాన్ హత్యాదివస్ మనకు గుర్తుచేస్తుంది అన్నారు. అల్లాహాబాద్ హైకోర్టు తీర్పు 1975 జూన్ 12న హైకోర్టు ఇందిరా గాంధీ 1971 లో గెలిచిన లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ప్రకటించింది. దీనితో ఆమె ఎంపీ పదవిని కోల్పోయారు. ఇది ఆమె రాజకీయ భవిష్యత్తుపై ముప్పుగా మారింది. దీన్ని నుండి బయటపడే రాజకీయ ఎత్తుగడనే ఎమర్జెన్సీ అన్నారు. ఇలాంటి సమయంలో నాటి జనతా పార్టీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ ఉద్యమం చేస్తే నాటి నాయకులను అక్రమంగా జైల్లో పెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అనంతరం ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితం అనుభవించిన నాయకులను ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సాంబమూర్తి, కరణం ప్రహ్లాద్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు సదానందం రెడ్డి, మాధవ రెడ్డి, రాష్ట్ర నాయకులు మిట్ట పరమేశ్వర రెడ్డి, కార్యవర్గ సభ్యుడు రమేష్, వెన్న ఈశ్వరప్ప, తెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్య రెడ్డి, దిశ అడ్వైజరీ కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహాన్, జిల్లా నాయకులు కాటన్ పల్లి ఆంజనేయులు, గాదె మహిపాల్ ముదిరాజ్, కేశవులు, గోవింద్ నాయక్, చంద్రలింగం, వివిధ మండల అధ్యక్షులు, మండల నాయకులు గడుసు మహిపాల్, కొండ ఆంజనేయులు, పోమల నరేష్, ప్రశాంత్, శ్రీశైలం, ఎర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన బిజెపి కార్యకర్తలు

# అభివృద్ధి బాటలో... ఆర్బిఓఎల్ కంపెనీ

ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి





అభివృద్ధి బాటలో రాడికల్ బయో ఆర్గానిక్ లిమిటెడ్ కంపెనీ

**యాలాల్ మేజర్ న్యూస్:(జూన్ 25)** మండలంలోని ఆర్బీఓఎల్ (రాడికల్ బయోఆర్గానిక్ లిమిటెడ్) సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కంపెనీలో ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2010లో 60లీటర్ల సామర్థ్యంతో ప్రారంభించి ఇప్పటి వరకు 20లక్షల లీటర్ల ఉత్పత్తి లక్ష్యానికి చేరుకోవడం జరిగింద న్నారు. ప్రస్తుతం 2లక్షల లీటర్లలో 1 లక్ష 10వేలు ఇథనాల్, 90వేల లీటర్ల ఈఎన్ఏ తయారు చేస్తున్నామని చెప్పారు. ఇథనాల్ ఫార్మా,లిక్కర్ కంపెనీలకు సరఫరా చేస్తుండగా ఈ ఎన్ఏను ఓఎంసీ, ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్ పీసీఎల్ కంపెనీలకు విక్రయించడం జరుగుతుందన్నారు. దీంతోపాటు కేంద్రం తీసుకవచ్చిన పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ బ్లెండింగ్ విధానానికి 3కోట్ల లీటర్ల ఆర్డర్ తీసుకోవడం జరిగిందని అన్నారు, ఇథనాల్ లక్ష్యానికి మించి తయారు చేస్తున్నామని తెలిపారు.ఇథనాల్ 20శాతం బ్లెండింగ్ అందిస్తున్న 60 కంపెనీలలో ఆర్బీఓఎల్ కూడా భాగస్వామ్యం కావడం గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీ పరిసర గ్రామాలు జక్కెపల్లి, జెన్నూర్ తదితర గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కంపెనీలో 15 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, ప్రతినెల రూ. 60లక్షలు వేతనాలు అందించడం జరుగు తుందన్నారు. ఈ సంవత్సరం రూ.500ల కోట్ల టర్నోవర్ సాధించడమే టార్గెట్‌గా పెట్టుకున్నామని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మహిపాల్ రెడ్డి

### శశిధర్ మృతి పట్ల సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నేత



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పీసరి మహిపాల్ రెడ్డి

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (జూన్ 25):** అలియాబాద్ పురపాలక సంఘంలోని మజీద్‌పూర్ గ్రామానికి చెందిన తుంకి స్వామి కుమారుడు శశిధర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు తుంకి రమేష్, బిక్షపతి, భాస్కర్ గౌడ్, శ్రీకర్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కుటుంబానికి అవసరమైన సమయంలో పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## రైతు భరోసా నిధులతో

# రైతుల ముఖాల్లో చిరునవ్వు

**మొదటిపేజీ తరువాయి...** వెల్లివిరు స్తోందని, ఇది రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ కమిట్‌మెంట్‌కు నిదర్శనమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు.బుధవారం వరకు జిల్లాలో 24,978 మంది రైతుల ఖాతాల్లో రూ.23.49 కోట్లు జమయ్యాయని కలెక్టర్ వివరించారు. వానాకాలం సాగు మొదలైన సమయంలో ముందుగానే ఈ నిధులు విడుదల కావడం రైతులకు మేలు చేస్తుందన్నారు.రైతులకు వ్యవసాయ పెట్టుబడి భారం తగ్గించడంతో పాటు ఉత్పాదకత పెంపునకు రైతు భరోసా పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. విడతల వారీగా రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్నామని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు.రైతు భరోసా నిధుల జమపై ప్రభుత్వం చూపిన స్పందనపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## "వృత్తి కళాకారుల ఉత్పత్తులు కొనుగోలు చేయండి"

▸▸ ఝాన్సీ రాణి పిలుపు ▸▸ హైదరాబాద్‌లో బీసీ వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభం ▸▸ జూన్ 25 నుంచి 29 వరకు ఐమాక్స్ పక్కన ఏర్పాటు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 25):** తెలంగాణ రాష్ట్ర అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బీసీ వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన అమ్మక మహోత్సవం బుధవారం ప్రారంభమైంది. జూన్ 29వ తేదీ వరకు హైదరాబాద్ జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం పక్కన, ఐమాక్స్ సమీపంలోని ఓపెన్ గ్రౌండ్‌లో ఈ ప్రదర్శన కొనసా గుతుంది. ఈ ప్రదర్శనలో కుమ్మరి, చేనేత, మేదరి, వడ్రంగి, పూసల తదితర వృత్తులకు చెందిన కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు ప్రదర్శించబడి, విక్రయించబడుతున్నాయి. వృత్తి ఆధారిత చేతివృత్తులకు ప్రోత్సాహం కల్పించడం, కళాకారులకు మార్కెట్ లభ్యం కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి టి. ఝాన్సీ రాణి మాట్లాడుతూ – "మా జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని బీసీ వృత్తి కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి, వారిని ప్రోత్సహించ గలరని కోరుతున్నాము" అని పేర్కొన్నారు.

**పబ్లిక్ నోటీసు**

వికారాబాద్ జిల్లా, పూడూర్ మండలం, తుర్క ఎనికేపల్లి గ్రామములో గల గడ్డమీది వెంకటయ్య సుగుణమ్మ కు చెందిన సర్వే నంబర్ 40 లో గల వెంకటేష్ సంధ్య నుంచి 1 ఎకరం 6 గుంటల భూమిని మరియు అదే గ్రామానికి చెందిన సాయమ్మ భర్త చంద్రయ్య కు చెందిన సర్వే నంబర్ 39లో గల 21 గుంటల భూమిని కొనుగోలు చేస్తున్నాము, ఇట్టి భూమిలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న మాకు తెలుపగలరు.
ఫోన్ నంబర్ :7670984137

# రాజ్యాంగ చట్టాలను పరిహాసం చేస్తున్నారు

## బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీవిఆర్





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 25): ఎమర్జెన్సీని తలపించే విదంగా రాజ్యాంగ చట్టాలను పరిహాసం చేస్తూ ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడటం ఘోరమైన చర్యని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎబి కాంప్లెక్స్‌లో బీజేపి పార్టీ ఆద్వర్యంలో జరిగిన సంవిదాన్ హత్యా దివాస్ అబియాన్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆనాడు ఎమర్జెన్సిలో జైలుకెల్లిన ఉద్యమకారులను బీజేపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రదానమైన ఆరు చట్టాల కారణంగా నేడు పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడని గుర్తుచేశారు. 1975లో ఇందిరాగాంధీ ప్రభుత్వం బలవంతంగా కుటుంబ నియంత్రణ చికిత్సలు చేసిందని గుర్తుచేశారు. పార్లమెంటు ఆమోదం లేకుండా ప్రజల పట్ల ఇందిరా ప్రభుత్వం వ్యవహరించిందని అన్నారు. మురికివాడపై పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి వందలాది మందిని చంపితే జనతా ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ విషయం వెలుగుచూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిల్లీ నడుబొడ్డులో ప్రజలను ఎన్‌కౌంటర్ చేసిన పాపం ఎమర్జెన్సిలో కాంగ్రెస్‌దేనని విమర్శించారు. రాజ్యాంగం ఎంతో చక్కగా అమలు చేస్తున్నది నాదేశం భారతదేశం అని ఎందరో గర్వంగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి భారతంలో రాజ్యాంగ చట్టాలను పరిరక్షించాలన్నారు. కొందరు పాలకులు రాజ్యాంగ చట్టాలను పరిహాసం చేసి ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వం 50 వేల మంది ఫోన్లను ట్యాప్ చేసి వారి జీవితాలతో ఆటలాడిందంటే పరిస్థితి అర్దం చే సుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్దన్ రెడ్డి, అందె బాబయ్య, జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్ గుప్త, డాక్టర్ విజయ్‌కుమార్, దేపల్లి అశోక్ గౌడ్, కమ్మరి భూపాలచారి, కొందుర్గు మనోహర్ రెడ్డి, నందిగామ వెంకటేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ డేల్ ది స్కూల్ యాజమాన్యం యూనిఫాం దందా

## –సిల్వర్ డేల్ ది స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 25) ః సిల్వర్ డేల్ ది స్కూల్ యాజమాన్యం స్కూల్ యూనిఫాంలను అధిక ధరలకు అమ్ముతున్నారని పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్‌లు మండిపడ్డారు. మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా దుకాణంలో సిల్వర్ డేల్‌ది స్కూల్ యూనిఫాం అమ్ముతున్నారని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం మున్సిపల్ అధికారులు దుకాణంను మూసివేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నిబంధనలకు విరుద్దంగా దుకాణంను నడుపుతూ ఇష్టానుసారంగా అధిక ధరలకు స్కూల్ యూనిఫాం అమ్ముతున్నారని మండిపడ్డారు. ఇంటర్నేషనల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం ట్రేడింగ్ లైసెన్స్ తీసుకొకుండా స్కూల్‌యూనిఫాం అమ్మడం చట్టరీత్యా నేరమని మండిపడ్డారు. దుకాణాదారుడు, స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, లేనిపక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఆధీకృత విత్తనషాపులపై ఎస్ఓటి అధికారుల దాడులు

## సోర్స్ సర్టిఫికెట్లు లేని రూ. 1,62,502ల విలువైన విత్తనాలు సీజ్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 25): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఆధీకృత విత్తన డీలర్‌షాపుల్లో బుధవారం రంగారెడ్డి జిల్లా రాచకొండ పోలీస్ కమీషనరేట్ ఎస్ఓటి అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవా కేంద్రం, అప్పారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీమహేంద్ర ఫర్టిలైజర్స్ తదితర షాపుల్లో ఎస్ఓటి అధికారుల బృందం తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా విత్తనాలకు సంబంధించిన ఇన్‌వాయిస్, బిల్లుల రసీదులతో పాటు విత్తనాల స్టాకులను అధికారుల బృందం పరిశీలించింది. ఈ తనిఖీల్లో విత్తనాలకు సంబంధించిన సోర్స్ సర్టిఫికెట్స్ లేని కారణంగా లక్షా 62వేల 502రూపాయల విలువైన విత్తనాలను గుర్తించి అధికారులు సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఓటి అధికారుల బృందం అయిన వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు కె.పద్మజ, విత్తన ధ్రువీకరణ అధికారిణి లావణ్య, ఎస్ఓటి సి.ఐ ముదస్సిర్ అలీతో పాటు మాడ్గుల మండల వ్యవసాయ అధికారిణి డి.అరుణకుమారిలు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

★మజిలీస్ ఏ ఉలమాయే హుఫాజ్ వా ధానేశ్వరనే మిల్లత్, మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ పోస్టర్ ను ఆవిష్కరించిన అసదుద్దీన్ ఓవైసీ




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 25):రక్త దాన శిభీరాలలో ఎక్కువ మంది యువకులు రక్తదానం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ హైదరాబాద్ ఎంపి మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటి షాహిన్ నగర్ లో ఈ నేల 29 న టిఎంజి ఫంక్షన్హాల్ లో మజ్లిస్ ఏ ఉలమాయే హుఫాజ్ వా దానిశ్వరనే మిల్లత్,మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ఏర్పాటు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తధానం చేసి రక్తం అవసరం ఉన్న వారికీ రక్తం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మజ్లిస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు ఓమర్ బామ్, హఫీజ్ అబ్దుల్ హది, డా ముస్తఫా అలీ సుఫియాని, బాబా భాయ్, జియా, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (జూన్ 25): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం రైతుబంధు విడుదల చేసిన రైతు బాంధవుడు అని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేఎల్ఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వక కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. రైతు భరోసా కార్యక్రమం గొప్ప అవకాశం అని రైతులంతా ఆనందంగా ఉన్నారని అన్నారు. కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక సేవలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తూ కేఎల్ఆర్ ట్రస్టుతో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. సేవకుడు మన కేల్లారని అన్నారు . అదే విధంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బ్రహ్మాండమైన విజయం సాధిస్తుందని అన్నారు, ఇందిరమ్మ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా రైతులకు అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ సునీతఆంధ్యానాయక్, దోమ శ్రీనివాస్ రెడ్డి, రాజు నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ ఆల్లె కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ప్రైవేటు బ్యాంకు జప్తుకు యత్నం



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 25) : ప్రభుత్వ లావాణి పట్టా భూమిపై ప్రైవేటు బ్యాంకులో ఋణం తీసుకుని ఆ ఋణం చెల్లించక పోవడంతో సదరు బ్యాంకు అధికారులు ఆ భూమిలో ప్రీకాస్టు వాల్ నిర్మాణం చేపడుతు జప్తుకు యత్నించిన వుదంతం శంషాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి రెవెన్యూ సర్వేనంబర్ 50లో శివకుమార్ అనే వ్యక్తికి రెండు ఎకరాల 21గుంటల ప్రభుత్వ లావాణి పట్టా భూమి వున్నది. ఈ భూమి పై ప్రైవేటు బ్యాంకులో ఋణం తీసుకుని ఆ ఋణం చెల్లించక పోవడంతో సదరు బ్యాంకు అధికారులు తాకట్టు పెట్టిన భూమిని స్వాధీనం చేసుకుని ప్రీకాస్టు వాల్ నిర్మాణం చేపడుతు జప్తుకు యత్నిస్తున్న సమాచారం శంషాబాద్ మండల ఎమ్మార్వో రవీందర్ దత్తు దృష్టికి రావడంతో వెంటనే స్పందించి రెవెన్యూ అధికారులతో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి అక్రమ ప్రీకాస్టు వాల్ నిర్మాణం కూల్చివేసి ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ విషయంపై శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ మాట్లాడుతూ... మదనపల్లి సర్వేనంబర్ 50లో 500ల ఎకరాల ప్రభుత్వ భూమిని వివిధ భూమిలేని రైతులకు అసైన్డ్ లావాణి పట్టాలు పంపిణీ చేశారు. ఈ భూమిలో వ్యవసాయం చేసుకోవడం మాత్రమే ఉపయోగించాలి కాని విక్రయ లావాదేవీలు జరిపిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. సదరు పట్టాదారు శివకుమార్ పాసుపుస్తకాలు స్వాధీనం చేసుకుని అతనిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో రవీందర్ దత్ అన్నారు.



# తాండూరులో పట్టుబడ్డ 1.5 కేజీల గంజాయి



తాండూరు మేజర్‌న్యూస్ (జూన్ 25): వికారాబాద్ జిల్లాలోని తాండూరు పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ పట్టుబడిన వ్యక్తి నుండి 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాండూరు పట్టణంలోని విలేమూన్ చౌరస్తాలో తనిఖీల్లో భాగంగా, ఒక వ్యక్తి గోనె సంచి వేసుకొని నడుచుకుంటూ అనుమానాస్పదంగా కనిపించినట్లు తెలిపారు. వెంటనే ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తన పేరు మొహమ్మద్ రఫీక్(43), తండ్రి మొహమ్మద్ షబ్బీర్, వృత్తి పండ్ల వ్యాపారి, నివాసం సీతారాంపేట్, తాండూరు, వికారాబాద్ జిల్లా అని వెల్లడించాడు. మొహమ్మద్ రఫీక్‌ను మరింత లోతుగా ప్రశ్నించగా, అతను తన నేరాన్ని స్వచ్ఛందంగా అంగీకరించాడు. తన సంపాదన కుటుంబ పోషణకు సరిపోవడం లేదని, అందుకే పొడి గంజాయిని విక్రయించాలని నిర్ణయించుకున్నానని, అందుకోసమే గంజాయిని తీసుకొని వచ్చి అమ్ముతున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై తాండూరు పోలీస్ స్టేషన్‌లో ఎన్డీపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, నిందితుడి నుండి సుమారు రూ. 30,000 విలువైన, మొత్తం 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారని, మత్తు పదార్థాల వ్యాపారం చేసే అది సమాచారం తెలిస్తే పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. అన్వర్ పాషా, టాస్క్ ఫోర్స్ సిబ్బందికి తాండూరు ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తాండూర్ పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అభినందించారు.

# ఈనెల 29న అమరచింతలో సాయిచంద్ విగ్రహావిష్కరణ....

- బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్
- సాయిచంద్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల




**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 25):** ఈనెల 29 (ఆదివారం) న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం అమరచింతలో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చాంద్ మౌర్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ తో కలిసి స్వర్గీయ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మౌర్య విగ్రహావిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 29( ఆదివారం) రోజు వారి స్వగ్రామం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గం అమరచింతలో సాయి చందు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని, కావున వికారాబాద్ జిల్లాలో ఉన్న సాయి చందు గారి అభిమానులు, తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కోఆర్డినేటర్ సయ్యద్పల్లి రాములు, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, పెద్ది అంజన్న, ఉద్యమకారులు మంచన్ పల్లి సురేష్, మల్లికార్జున్, అనిల్, సుభాష్, కృష్ణ, శీను నాయక్, కిషోర్, నరసింహ, వరుణ్, కృష్ణ మౌర్య, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పంటలకు భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం

- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం
- శామీర్‌పేట మండలంలో కార్యక్రమం
- నాయకులు, రైతుల సందడి



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**శామీర్‌పేట మేజర్ న్యూస్ (జూన్ 25):** రైతులు పెట్టుబడి లోపంతో ఇబ్బంది పడుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా నిత్యం అండగా నిలుస్తోందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి తెలిపారు.

బుధవారం అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని మజీద్‌పూర్ రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ శామీర్‌పేట మండల ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ –

“కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల వెన్నంటిగా ఉంటుంది. రైతు భరోసా పథకం ద్వారా నేరుగా ఖాతాల్లో నిధులు జమ చేయడం వల్ల రైతులకు ఆర్థిక భరోసా లభిస్తోంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, తుంకి మల్లేష్, గాదె వెంకటేష్, గడ్డం రమేష్, ఎల్ల మల్లేష్, రామిడి శశిధర్ రెడ్డి, బండి రాంరెడ్డి, బండి శ్రీకర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, భూమిరెడ్డి, నవీన్ రెడ్డి, రాము, కుడుముల వెంకటేష్, మణికొండ నవీన్, నాటకారి వెంకటయ్య, బాలేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో డాక్టర్లకు ఉద్యోగావకాశం

- జూన్ 27 వరకు దరఖాస్తుల స్వీకరణ
- డిఎం అండ్ హెచ్వో డా.సీ ఉమాగౌరీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 25):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అర్హత కలిగిన డాక్టర్లకు ఉద్యోగావకాశం కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బుధవారం నోటీసు విడుదల చేసింది. ఒప్పంద ప్రాతిపదికన మరియు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో మొత్తం 15 పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరీ తెలిపారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 13 పోస్టులు... కుకట్‌పల్లి కేంద్రంలో 2 పోస్టులు**

“జిల్లాలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 13 పోస్టులు, కుకట్‌పల్లి హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రంలో 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయి,” అని ఉమా గౌరీ తెలిపారు.

**వైద్య మండలిలో నమోదు తప్పనిసరి**

అలాగే ఆమె మాట్లాడుతూ, “తెలంగాణ వైద్య మండలిలో నమోదు కలిగిన డాక్టర్లు మాత్రమే దరఖాస్తు చేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైటు ద్వారా దరఖాస్తు పత్రాన్ని పొందగలరు. పూర్తిగా నింపిన దరఖాస్తుతో పాటు, అవసరమైన ధృవపత్రాల ప్రతులు, 500 రూపాయల విలువ గల డిమాండ్ డ్రాఫ్టును జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పేరుపై తీసుకొని ప్రత్యక్షంగా కార్యాలయంలో సమర్పించాలి” అని వివరించారు.

**దరఖాస్తులు ఈ చిరునామాకు సమర్పించాలి:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి కార్యాలయం, మొదటి అంతస్తు, ఎఫ్–1, ఐడీఓసీ భవనం, అంతాయిపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.

**దరఖాస్తులకు చివరి తేదీ – జూన్ 27** “దరఖాస్తులను జూన్ 27వ తేదీన ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే స్వీకరిస్తాం” అని ఆమె స్పష్టం చేశారు.

## డీసెట్ –2025 దృవపత్రాల పరిశీలనకై

# మరొక్కసారి అవకాశం

### జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ కే. రామాచారి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 25):** డీసెట్ –2025 దృవపత్రాల పరిశీలనకై మరొక్కసారి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ కే. రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో– 2025 ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు రెండవ విడత ధ్రువపత్రాల పరిశీలన జూన్ 27న నిర్వహించనున్న ట్లు ఆయన తెలిపారు. మొదటి సంవత్సరం తెలుగు, ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియంలో అడ్మిషన్ల కోసం ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన సమయంలో ర్యాంకు కార్డు, హాల్ టికెట్, ఎస్ఎస్సి, ఇంటర్ మెమోలు, 4 నుండి 12వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు కులము ఆదాయము ధ్రువపత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు. వెబ్ కౌన్సిలింగ్ జూన్ 28 నుండి 30 తేదీ వరకు ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే మొదటి విడతలో కాలేజీలో చేరినటువంటి అభ్యర్థులు కళాశాలను మార్చుకొనుటకు జూన్ 28 నుండి 30 వరకు అవకాశం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇతర వివరములకు 9441071533 ద్వారా సంప్రదించవలసినదిగా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## అమ్మవారిని దర్శించు కున్న “కరణం “ఫ్యామిలీ



తాండూరు, మేజర్ న్యూస్ (జూన్ 25):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార సమన్వయ కర్త మరియు సీనియర్ న్యాయవాది ఐన కరణం పురుషోత్తం రావు బుధవారం నాడు తాండూరు మండలం కోతులపూర్ లో వెలసి ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. తన సతీమణి సంధ్య తో పాటు కుమారుడు అనూరుద్ రావు, కోడలు, మనుమనితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, తమ తమ పేర్ల మీద అర్చనలు చేశారు. ఎంతో మైమ కలిగిన అమ్మవారిని తరచుగా సందర్శించి, దర్శించుకుంటాం అని కర ణం పురుషోత్తం రావు పేర్కొన్నారు.

# మక్తమాధారంలో ఘనంగా బిజెపి జిల్లా నేత నింగ్యారి జన్మదిన వేడుకలు

★తన పుట్టినరోజున ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, మిఠాయిలు పంపిణీ చేసిన బిజెపి నేత





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 25): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో బుధవారం భారతీయ జనతాపార్టీ జిల్లా నాయకులు, మాజీ వార్డుసభ్యులు నింగ్యారి యాదగిరి జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నింగ్యారి యాదగిరిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి స్థానిక ప్రధాన కూడలిలలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి జన్మదిన కేక్‌ను కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నింగ్యారి యాదగిరి, బిజెపి నాయకులు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి నేత నింగ్యారి తన పుట్టినరోజును పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలకు చెందిన చిన్నారులందరికి ఉచితంగా మధ్యాహ్నభోజన ప్లేట్లు పంపిణీ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి కడ్తాల్ మండలాధ్యక్షులు దోనాదుల మహేష్, మాజీ అధ్యక్షుడు మన్యా నాయక్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు భగీరథ, నాయకులు రెడ్యానాయక్, గడ్డం వెంకటేష్ , నరేష్, శంకర్, నర్సింహ్మా, జంగయ్య, మాజీ వార్డు సభ్యులు జనిల్, రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు లక్ష్మి నర్సింహ్మ , మంజుల , పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మీ రాజకీయ డ్రామాలు ఎన్నికల స్టంట్‌ను కట్టి పెట్టండి



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:25): బుదవారం నాడు షాద్ నగర్ ఏ సీ పి నీ స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు నియోజక వర్గ ఓ బి సి చెర్మెన్ చంద్రశేఖర్. కోందుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి. మాజీ ఎం పి పి. బస్వరాజు గౌడ్. తదితరులు కలసి మా చౌదరి గూడెం లో నే పోలీస్ స్టేషన్ ను నూతనంగా నిర్మించాలని వినతిపత్రం సమర్పించా మని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు విలేకరుల సమావేశంలో తెలిపారు. రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ. కానీ బి జే పి పార్టీ కేంద్రం లో అధికారంలో ఉండి ఎందుకు ప్రభుత్వ భవనాలు నిర్మించలేదు అని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నిక లను దృష్టిలో పెట్టుకొని ఓ బూటకపు జే ఏ సి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మండల ప్రజలకు మిరు ఎన్ని ఎత్తుగడలు వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. మండల ప్రజలు మొన్న జరిగిన ఎలక్షన్ లలో బి ఆర్ ఎస్ పార్టీ కి కర్రు కాల్చి వాత పెట్టిన సంగతి మర్చిపోయారా అని ఆయన అన్నారు. మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ చౌదరి గూడెం మండల కేంద్రము లో నే పోలీస్ స్టేషన్ ను నూతనంగా నిర్మించాలని షాద్ నగర్ ఏ సి పి లక్ష్మీనారాయణ ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్, బి జే పి పార్టీ నాయకులు ఓ కొత్త డ్రామాకు తెరతీశారు అని ఆయన అన్నారు. మిరు ఎన్ని ఎత్తుగడలు వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. షాద్ నగర్ ఏ సి పి నీ కల్సినవారు గిరిజన రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘునాయక్, గుంజాల్ల్ పహాడ్ మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎం పి పి. చంద్రబాబు గౌడ్, ఎజాస్ అలీ. అమృతం దామోదర్. తదితరులు ఉన్నారు ఈ సమావేశానికి హాజరైన నాయకులు ఏల్లేస్వర్, చౌదరి గూడెం మాజీ ఉప సర్పంచ్ కలీల్ హమధ్. ఎస్ సి మండల కన్వీనర్ రవికుమార్. బుగ్గ రాజు. తాజోధిన్. కటిక బాబు గొబ్ర నాయక్ అంజ నేయులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# డిమాండ్లను పరిష్కరించండి




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 25): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ పరిధిలో గల వెంకటేశ్వర హేచరీస్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. తమకు దక్కాల్సిన హక్కుల కోసం గత తొమ్మిది రోజులుగా పరిశ్రమ ఎదుట దర్నా చేపడుతున్నా పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోతున్నారు. కార్మికుల సమస్యలపై గత ఏడాది నిరసన తెలిపితే నామమాత్రపు హామీలు ఇచ్చి యాజమాన్యం నేటి వరకు వాటి ని పూర్తి చేయలేదన్నారు. ప్రతి ఏడాది కనీసం రు.300 సర్వీస్ బెనిఫిట్స్ పెంపు, 25శాతం ఇంక్రిమెంట్, ఐదేళ్లకు ఒకసారి గ్రేడ్ చేంజ్ వంటి డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చే శారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు 15 నుండి 30 ఏళ్ల సర్వీసు ఉన్నా ఒక్కరికి కూడా న్యాయం జరగడం లేదన్నారు. శాంతియుతంగా పరిశ్రమ ముందు దర్నా చేస్తుంటే యాజమాన్యం తమను పోలీసుల ద్వారా భయబ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లపై పరిశ్రమ యాజమాన్యం కాలయాపన చేయకుండా వెంటనే స్పందించాలని లేని పక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 25): కేశంపేట మండలం లేమామిడి గ్రామ పరిధిలోని తుర్కలపల్లికి చెందిన దిద్దెల ప్రశాంత్(30) మంగళవారం రాత్రి ఉరి వేసుకుని మృతి చెందినట్లు సిఐ నరహరి తెలిపారు. ఆర్థిక సమస్యల కారణంగా ప్రశాంత్ తన భార్య క్రిష్ణవేణి తరుచు ఇంట్లో గొడవ పడుతుండేవారు. గత నెల రోజుల క్రితం ప్రశాంత్, క్రిష్ణవేణిలు గొడవ పడగా ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నెల 23న ప్రశాంత్ తన భార్య క్రిష్ణవేణిని తీసుకురావడానికి అత్తవారింటి వద్దకు వెళ్లగా ఆమె తనతో రావడానికి నిరాకరించడంతో 24న తిరిగి గ్రామానికి చేరుకున్నాడు. ప్రశాంత్ తండ్రి పెద్దయ్యతో కలిసి రాత్రి భోజనం చేసి తండ్రి పడుకున్న తరువాత 11.30 గంటల ప్రాంతంలో తాడుతో ఇంట్లోని రేకుల పైపుకు ఉరి వేసుకున్నాడు. కొద్దిసేపటికి పెద్దయ్య లేచి కొడుకు కోసం చూడగా ఉరి వేసుకుని ఉన్నాడు. వెంటనే పెద్దయ్య తన తమ్ముడు అంజయ్యను పిలిచి ప్రశాంత్‌ను చికిత్స నిమిత్తం తలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ సంఘటనపై మృతుడి తండ్రి దిద్దెల పెద్దయ్య ఆర్థిక సమస్యల కారణంగా మనస్థాపంతో తన కుమారుడు ప్రశాంత్ ఉరి వేసుకుని మృతి చెందాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 25): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పోరుగు సేవ పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర వస్తువులను కార్పొరేషన్ కమిషనర్ చేతుల మీదగా అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-26 సంవత్సరపు నిత్యవసర వస్తువులను కార్పొరేషన్ కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ తో పాటు పలు అధికారులతో కలిసి కార్యాలయం నందు సిబ్బందికి కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అధికారి ఎస్ నాగేందర్ రెడ్డి, రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ యం నరసింహ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాము, పారిశుధ్య సిబ్బంది జవాన్ల తదితరులు పాల్గొన్నారు.

## దుకాణ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 25)పట్టణంలోని వ్యవసాయం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఆవరణలోనిర్మించిన దుకాణ సముదాయాన్ని ఈనెల 27న ప్రారంభిస్తున్నట్లు ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సి నీహ్మ, తెలిపారు.రూ.65 లక్షలతో ఎనిమిది దుకాణాలు నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం దుకాణ సముదాయ ప్రారంభోత్సవ ఏర్పాట్లను మార్కెట్ డైరెక్టర్లు, స్థానిక నాయకులతో కలిసి నరసింహ ,భాస్కర్ రెడ్డిలు పరిశీలించారు ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ.ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ మల్లు రవిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు కార్యక్రమానికి నాయకులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం,రైతులకు వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించినట్లు ఆయన చెప్పారు.కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు కండే పాండురంగయ్య, , వస్పుల శ్రీశైలం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్,మాజీ సర్పంచులు బలరాం,శ్రీను,సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ,రూపం వెంకటరెడ్డి,కొప్పు విజేందర్ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పి అసెంబ్లీ కార్యదర్శిగా మహేందర్



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 25): షాద్‌నగర్ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కార్యదర్శిగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గ్రామానికి చెందిన కొండేటి మహేందర్‌ను ఏకగ్రీవ ంగా ఎంపికచేశారు. బుధవారం బీఎస్పి షాద్‌నగర్ నియోజకవర్గ అద్యక్షుడు సొంటె శ్రీనివాస్ ఆద్వర్యంలో పట్టణంలో బీఎస్పి పార్టీ అత్యతవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండేటి నర్సింలు హాజరయ్యారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతానికై కమ్మదనం గ్రామానికి చెందిన మహేందర్‌ను అసెంబ్లీ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నియోజకవర్గ బీఎస్పి అధ్యక్షుడు సొంటె శ్రీను మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ ఆశయాలను సాదించే క్రమంలో క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. పార్టీ విది విదానాలను అనుసరిస్తూ నియోజకవర్గంలో బీఎస్పి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలలో బీఎస్పి అసెంబ్లీ కార్యదర్శి తుప్పరి కుమార్, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు శివగళ్ల ఆంజనేయులు, నాయకులు కొండేటి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు ఉపసంహరించాలి

**జూలై 9 దేశవ్యాప్త సమ్మెకు నోటీసులు**



నాగారం మున్సిపాలిటీ మేనేజర్ సురేష్ రెడ్డికి అంద జేస్తున్న నోటీస్



దమ్మయి గూడ మున్సిపల్ మేనేజర్ వెంకటేష్‌కి సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మిక నాయకులు

కీసర,మేజర్ న్యూస్ (జూన్ 25):
కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు జూలై 9న చేపట్టనున్న దేశవ్యాప్తంగా సమ్మెకు సంబంధించి సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు బుధవారం మున్సిపల్ అధికారులకు నోటీసులు అందజేశారు. దమ్మాయిగూడ మున్సిపల్ మేనేజర్ వెంకటేష్, నాగారం మున్సిపాలిటీ మేనేజర్ సురేష్ రెడ్డికి నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నేత బంగారు నర్సింగ రావు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు యాదన్న, మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్‌లు అమలు ద్వారా ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఎస్ఐ, పీఎఫ్ లాంటి హక్కులు సరిగ్గా అమలుకాకపోతాయని తెలిపారు. అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని సమయం కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని డిమాండ్ చేశారు. జూలై 9 సమ్మెలో కార్మికులు, కర్షకులు, శ్రామికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..

**డిటిడిఓ కమలాకర్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న డిటిడిఓ



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 25):**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని డిటిడిఓ కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు. నాశ ముక్త భారత్ అభియాన్ యాంటీ డ్రక్స్ అవేర్నెస్ వీక్ 2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అండర్ 14, 17 వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిటీడీవో మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ధూమపానం, గుట్కా, తంబాకు లాంటి వాటిని ద్వారా జీవితాన్ని నాశనం చేసుకోవడం కాకుండా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేసిన వాళ్లం అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజు, స్పోర్ట్స్ ఇన్చార్జ్ రాజేందర్ రాథోడ్, ఉపాధ్యాయులు గోపాల్, రాములు, సతీష్, రమేష్, నరసింహులు, శ్రీకాంత్, వంశీ, వెంకటయ్య, కృష్ణయ్య పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం..

**పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి ▸▸ బండవెల్కిచర్ల గిరిజన సంక్షేమ శాఖ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు**



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 25): మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు అందరూ కృషి చేయాలని పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవం సందర్భంగా కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన సంక్షేమ శాఖ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్, దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్, కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులనే డ్రైవర్‌లుగా నియమించాలి

**– ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్**



స్కూల్ బస్సులను తనికి చేస్తున్న ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (**జూన్ 25):**
పాఠశాల యజమాన్యం డ్రైవివంగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులనే డ్రైవర్‌లుగా నియమంచాలని పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ అన్నారు .బుదవారం పెద్దేముల్ మండల బుద్దారం గ్రామం వద్ద పాఠశాల వహణాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌లేని వహణాలపు తనికిలే చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాఠశాల బస్సులకు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు బస్సుకు సంబందించిన కాగిదాలు పూర్తిగ ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల బస్సులను తనికి చేయడం జరుగుతుందన్నారు. రవాణాకు ఉపయోగించే వహనాలు తప్పని సరిగ పిట్నెస్ కలిగి ఉండాలన్నారు. కాలం చెల్లిని, లేదా పిట్నెస్ లేని వహణాలను విద్యార్థుల రవాహణాలకు ఉపయోగించరాదన్నారు. వాటిని ఉపయోగం చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్**



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 25):** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ కొత్తపేట డీస్ట్రిక్ 320- డి ఆధ్వర్యంలో కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్, అఫ్తాల్మిక్ అధికారి జవహర్ లాల్, క్లబ్ ప్రెసిడెంట్ క్రిష్ణ మోహన్ రెడ్డి, కె.విజయ వెంకటారంగా మాట్లాడుతూ... జులై నెల నుంచి ఉచిత శిబిరాన్ని భారీఎత్తున నిర్వహిస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో 64 మందికి కంటి పరీక్షలు చేశామని అందులో 47 మంది శుక్లాల వ్యాధితో బాధపడుతున్నటు గుర్తించి వారిలో 30 మందికి ఆపరేషన్ అవసరం అని గుర్తించి వారిని పుష్పగిరి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 320-డి ప్రెసిడెంట్ క్రిష్ణ మోహన్ రెడ్డి ,హెల్త్ క్యాంప్ చైర్మన్ విజయ వెంకటారంగా, డా. మాధురి, డీస్ట్రిక్ ఫార్మసీ ఆఫీసర్ విజయకుమార్, ల్యాబ్ టెక్నిషన్ నవీన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో పశు సంచార సిబ్బంది



**మేడ్చల్ జిల్లా ప్రతినిది,మేజర్ న్యూస్ (జూన్ 25):**
రాష్ట్రవ్యాప్తంగా 1962 పశు సంచార వైద్య వాహన సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కూడా ఇదే పరిస్థితిలో ఉన్నారని ఆవేదన బుధవారం మీడియా తో వ్యక్తం చేశారు. జీతం లేకపోయినా పశువులకు వైద్య సేవల విషయంలో ఏ మాత్రం వెనుకడుగు వేయలేదని, గ్రామీణ ప్రాంతాల్లో అరణ్యప్రాంతాల్లోనూ సేవలందిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేకపోవడం నిరాశ కలిగించిందని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వ మద్దతు లభించి జీతాలు విడుదల చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వమే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరున్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన దరకాస్తులను పరిశీలించి డేటా ఎంట్రీ చేయాలి

▸▸ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 25): జిల్లాలో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని మాడుల్స్ లో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తహసిల్దార్లకు ఆదేశించారు. మంగళవారము మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల తహసిల్దార్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడు తూ... జిల్లాలో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన దరకాస్తులను పూర్తి స్తాయి లో పరిశీలించి డేటా ఎంట్రి చేయాలనీ, గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరకాస్తు లకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి ఆగస్టు 15 నాటికి పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. మరణ ధ్రువీకరణ బర్త్ సర్టిఫికెట్స్ కు సంబంధించి వెరిఫికేషన్ పూర్తి సర్టిఫికెట్ లు జారి చేయాలనీ ఆదేశించారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం క్రింద కుటుంబ యజమాని చనిపోతే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోసం అర్జి చేసుకున్న వారి దరకాస్తులను విచారణ చేసి నివేదికలు పంపాలని తహసిల్దార్లకు ఆదేశించారు. మండలాలలో మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు 20 గుంటల స్థలాన్ని గుర్తించాలని, ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ వాసుచంద్ర , అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

▸▸ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 దోమ మండల ఉపాధ్యక్షుడు ఎల్ పి నర్సిములు



**దోమ,మేజర్‌న్యూస్ (జూన్ 25):** కుల్కచర్ల మండలపరిధిలో ని పుట్టపహాడ్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసులు పెట్టాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 దోమ మండల ఉపాధ్యక్షులుఎల్ పి నర్సిములు డిమాండ్ చేశారు. తేదీ 21/06/2025 శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగిందని భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుని కోసం రాజ్యాంగం రాసిన బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి దశ దిశ చూపెట్టిన మార్గదర్శకుడు మహనీయుడు అని ఇలాంటి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసే వారిని కఠినంగా శిక్షించాలని వీళ్లకు వేసే శిక్షణ చూసి ఎవరు కూడా విగ్రహాల జోలికి వస్తే ఇంత కఠినంగా శిక్ష ఉంటుందా అని భయపడాలి అని కొనియాడారు ధ్వంసం చేసినవారూ ఎవరు అయినా సరే దేశద్రోహులుగా బహిష్కరించి కఠినంగా శిక్షించాలిఅన్ని వారు తెలియజేశారు.

# పాఠశాలలో ఉపాధ్యాయులు ఎక్కడ..?

- మా పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపుతాం
- 40 మంది విద్యార్థులకు ఒకరే ఉపాధ్యాయులు
- పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన



పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 25): కొన్నిచోట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేక వెలవెల బోతున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి గాను విద్యాశాఖ బడిబాట కార్యక్రమాన్ని జూన్ 1 నుండి ప్రారంభించింది. కొన్ని పాఠశాలలో విద్యార్థులు చేరిన, మరికొన్ని చోట్ల మిశ్రమ స్పందన ఉన్నది. కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం ఉట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. గత మూడు రోజుల క్రితం ఒక ఉపాధ్యాయురాలు బదిలీ వెళ్లినట్లు తెలిపారు. ఇప్పుడు అక్కడ ఒక్కరే ఉపాధ్యాయులు ఉన్నారు. బుధవారం తల్లిదండ్రు లు పాఠశాలకు చేరుకొని 40 మంది విద్యార్థులకు ఒకరే ఉపాధ్యాయులు ఎలా బోధిస్తారని, మా పిల్లలకు అన్యాయం జరుగుతుందని మేము మా పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపిస్తామని హెచ్చరించారు. బడిబాట కార్యక్రమంలో ప్రైవేటు స్కూలు వద్దు గవర్నమెంట్ స్కూలు ముద్దు అని చెప్పి ఇప్పుడు మా పిల్లలకు విద్యాబోధన చేయడానికి ఉపాధ్యాయులు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇట్టి సమస్య మీద మండల విద్యాధికారికి ఫోన్ ద్వారా సంప్రదించగా ఉపాధ్యాయురాలు బదిలీపై వెళ్లిందని సీఎం ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చిందని అందుకే రిలీజ్ ఆర్డర్ ఇచ్చామని ఎంఈఓ తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం త్వరగా చర్యలు చేపట్టి మా పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించగలరని తల్లిదండ్రులు కోరారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలి – ఎమ్మెల్యే కాలె యాదయ్య



**చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 25) :** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిగ్రీ కళాశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ప్రిన్సిపాల్ కాంచనలతను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యనందించాలని అధ్యాపకులను ఆదేశించారు. విలువలతో కూడిన విద్యనందిస్తే ఉన్నతులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో మొదటి అంతస్తులో అదనపు గదులను త్వరిగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# మాడ్గుల జడ్‌పిహెచ్ఎస్‌లో సిజిఆర్ సంస్థ బేస్‌లైన్ సర్వే

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 25):** పాఠశాల విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నయంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బేస్‌లైన్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ రజినీకాంత్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రధానోపాధ్యాయులు సిద్ధాపురం సుదర్శన్ ద్వారా తెలుసుకొని నమోదుచేసుకున్నారు.

ఈసందర్భంగా జడ్‌పిహెచ్ఎస్‌లో వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్, డిక్లేర్ నో ప్లాస్టిక్ జోన్, డిక్లరేషన్ అఫ్ మదర్ ట్రీ, కిచెన్ గార్డెన్, సాయిల్ అండ్ సీడ్ మ్యూజియం, మెడిసినల్ గార్డెన్, రెన్యువల్ ఎనర్జి (సోలార్), ప్లాంటేషన్, ప్రిపరేషన్ అఫ్ విలేజ్ జియోగ్రఫీ మ్యాప్ అండ్ రిపోర్ట్, ప్లాంటేషన్ తదితర కార్యక్రమాల నిర్వాహణకు తోడ్పడుతున్నందుకు సిజిఆర్ సంస్థకు పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, టిఎస్ యూటిఎఫ్ మండల అధ్యక్షులు దేవయ్య, ఉపాధ్యాయబృందం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు లక్ష్మీ, యం. దేవయ్య, సుధాకర్, జాక్వీమ్‌రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు సునీత, రక్షిత, చరణ్, వైష్ణవి, భారత్ తేజ తదితరులు పాల్గొన్నారు.




వివరాలు నమోదు చేసుకుంటున్న సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ రజినీకాంత్

సూర్య
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవఉన్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## హిందూ మనోభావాలు దెబ్బతీసిన

# సైన్స్ టీచర్‌ని సస్పెండ్ చేయాలి

- యాలాల్ జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో అమానుషం ఘటన
- ఏబీవీపీ,బజరంగదళ్, హిందూవాహిని,బీజేపీ యువకులు పెద్ద ఎత్తున ఆందోళనలి
- ఆవు మెదడును తరగతి గదిలో ప్రత్యక్షంగా చూపించిన సైన్స్ టీచర్ ఖాసింబీ
- పాఠశాల ఆఫీస్ కార్యాలయంలో తోటి ఉపాధ్యాయులు ఇదేమిటని ప్రశ్నించగా ఆవు మెదడు అని చెప్పిన టీచర్
- సైన్స్ టీచర్ వ్యవహారంపై మండిపడ్డ హిందూ సంఘాలు
- సైన్స్ టీచర్‌ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల ముందు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా ఆందోళన..



హిందూ మనోభావాలు దెబ్బ తీసిన టీచర్‌ని సస్పెండ్ చేయాలని హిందు వాదులు ఆందోళన


టీచర్‌ని సస్పెండ్ చేయాలని ఎస్ఐకి ఫిర్యాదు చేసిన ఏబీవీపీ నాయకులు

**యాలాల మేజర్ న్యూస్:(జూన్ 25)** మండల కేంద్రములోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆవు మెదడును తీసుకువచ్చి విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించిన అవమాన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే... యాలాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల సైన్స్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న ఖాసిం బీ మంగళవారం 10వ తరగతి గదిలోకి ఆవు మెదడు తీసుకువెళ్లి ప్రత్యక్షంగా విద్యార్థులకు వివరించింది. దుర్గంతపరితంగా ఉన్న ఆ మెదడు యొక్క వాసనను విద్యార్థులు భరించలేక తీవ్ర అవస్థలుపడ్డారు. పదవ తరగతితో పాటు మరికొన్ని తరగతిలో ఆవు మెదడును చూయించి వివరించింది. మొదటి పాఠం మధ్యలో మానేసి సెప్టెంబర్ లో జరగాల్సిన పాఠంలోని విషయాన్ని ఆధారంగా ఆవు మెదడును చూపించడం పలు విమర్శలకు తావిస్తుంది.త్రీడీ డైమెన్షన్ బోర్డు ఉన్నప్పటికీ ఆవు మెదడు తీసుకురావడం ఏమిటని హిందూ వాదులు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్,హిందూ సంఘాలు పాఠశాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. హిందూవులు గోమాత గా పూజించే అవు మెదడుతో పాఠం చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా పాఠశాలకు చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు.బుధవారం పెద్ద ఎత్తున వివాదం తెలియజేయడంతో పాటు హిందూ వాదులు జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలను బహిష్కరించి విద్యార్థులు హిందూ వాహిని ర్యాలీగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు చేరుకొని బైటాయించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.రూరల్ సీఐ నగేష్,ఎస్ఐ గిరి,ఎంఈఓ, స్థానిక ఎమ్మార్వో పాఠశాలకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థుల ఉపాధ్యాయుల అభిప్రాయాలు తీసుకుని డీఈవో,కలెక్టర్ కు వివరాలను అందించడం జరుగుతుందని శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు.ఈ విషయాన్ని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని తాండూరు రూరల్ సీఐ నగేష్ తెలిపారు.ఈ సందర్భంగా భాజపా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ... హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆవు మెదడును తీసుకువచ్చి విద్యార్థులకు వివరించడం ప్రతి ఒక్క హిందువు ప్రతిఘటించాల్సిన విషయం అన్నారు.ఈ విధంగా విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సైన్స్ టీచర్ వ్యవహారశైలిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విధమైన చర్యకు పాల్పడ్డ సైన్స్ టీచర్ పై పోలీస్ శాఖ విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఆవు మెదడు ఎక్కడి నుండి వచ్చిందని,ఒక ఆవును హత్య చేస్తేనే ఆ మెదడు తీసుకురావడానికి ఆస్కారం లభిస్తుందని,గోవును హత్య చేసి,హిందూ మనోభాను దెబ్బతీసే విధంగా ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ వాదులు డిమాండ్ చేశారు.

**టీచర్ వహరణ అనంతరం టీచర్ మాట్లాడుతూ...ఆవు మొదడు కాదు**

మరోవైపు జరిగిన సంఘటనపై సైన్స్ టీచర్ ఖాశీంబీ విద్యాధికారికి వివరణ ఇచ్చారు.మెదడు అనే అంశంపై విద్యార్థులకు తెలిపేందుకు గొర్రెకు చెందిన మెదడు తీసుకరావడం జరిగిందని తెలిపారు. ఈ వివాదంపై జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని పాఠశాల హెచ్ఎం మల్లమ్మ తెలిపారు.కార్యక్రమంలో తాండూరు రూరల్ సీఐ నగేష్,ఎమ్మార్వో వెంకట స్వామి,ఎంఈఓ రమేష్,ఎస్ఐ గిరి, బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్,బీజేపీ సీనియర్ నాయకులు రజనీకాంత్,సిద్రాల శ్యాంప్రసాద్ ,మహిపాల్,సాయి హన్మంత్ ముదిరాజ్, ఏబీవీపీ,నర్సింహా బజరంగదళ్,హిందూ వాహిని,బీజేపీ యువకులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు. స్కూల్ టీచర్ పై కేసు నమోదు చేసినట్లు యాలల్ ఎస్సై గిరి తెలిపారు.


ఆందోళన విరమించాలని హిందూ వాదులకు సూచిస్తున్న సిఐ నగేష్

## ఉపాధ్యాయురాలు కాసింబి సస్పెండ్

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 25):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ యలాల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ బోధించే ఉపాధ్యాయురాలు ఆవు మెదడును చూయిస్తూ పాఠ్యాంశాన్ని బోధించారు. ఈ సంఘటనపై అందిన ఫిర్యాదును స్థానిక మండల విద్యాధికారి రమేష్ పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులను విచారణ చేసి, ప్రాథమిక విచారణ నివేదికను జిల్లా కార్యాలయానికి అందించారు. ఈ నివేదిక ఆధారంగా చేసుకొని కాసింబి స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ యలాల్‌ను జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం సస్పెండ్ చేశారని జిల్లా విద్యాధికారి రేణుకా దేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## కీసర 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

### - నూతన ప్రొగ్రాం మానేజర్ భూమా నాగేందర్



**కీసర, మేజర్ న్యూస్, (జూన్ 25):** కీసర మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల 108 వాహనాన్ని మేడ్చల్ జిల్లా నూతన ప్రొగ్రాం మానేజర్ భూమా నాగేందర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 108 సిబ్బంది పనితీరును, రికార్డులను పరిశీలించారు. అత్యవసర సమయంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే పరికరాలు, వాటి పనితీరును గురించి 108 సిబ్బందిని అడిగి తెలుసుకుని, అత్యవసర మందుల స్టాక్ రికార్డును చూశారు. క్షత-గాత్రులకు మరియు రోగాలకు వైద్యం అందిస్తున్నా వైద్య పరికరాలను పరీక్షించి వాటి పనితీరును తెలుసుకున్నారు. కీసర 108 అంబులెన్స్ లో అన్ని రకాల వైద్య పరికరాలు, మరియు అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని సిబ్బంది తెలిపారు, కీసర 108 సిబ్బంది పనితీరు బాగుందని మెచ్చుకుంటూనే అత్యవసర పరిస్థితుల్లో ఉన్న డెలివరీ మహిళలకు అంబులెన్స్ లోనే ప్రసవము చేయటం, మరియు క్షత-గాత్రులకు సరైన సమయంలో చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది ఈ.ఏం.టి చిత్రం రవి, పైలట్. రాంబాబులను అభినందించారు.

## జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు ఘనంగా నిర్వహణ

### 55 మందికి పోటీలు - ఉత్తీర్ణులకు రాష్ట్ర స్థాయిలో అవకాశాలు


జిల్లా యువజన క్రీడల అధికారి జీవీ గోపాల్ రావు

**మేడ్చల్ జిల్లా ప్రతి8నిధి,మేజర్ న్యూస్ (జూన్ 25):** జిల్లాలోని క్రీడా పాఠశాల ల్లో ప్రవేశార్థంగా బుధవారం జిల్లా స్థాయి ఎంపికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికల కోసం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో హకీంపేటలోని తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ఈ ఎంపికలు జరిగాయి. మొత్తం 55 మంది విద్యార్థులు వివిధ క్రీడా పరీక్షల్లో పోటీపడ్డారు. నిర్వహించిన పరీక్షలు ఈ విధంగా ఉన్నాయి: ఎత్తు,బరువు, 30మీటర్లఫ్లయింగ్స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్,మెడిసిన్ బాల్ త్రో,800 మీటర్ల పరుగు, పటికల్ జంప్,6X10 మీటర్లషటిల్ పరుగు,మెడికల్ టెస్ట్.ఈ పోటీల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను జూలై 3, 4 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఎంపికలకు పంపించనున్నట్టు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జీవి గోపాల్ రావు తెలిపారు.



జిల్లా స్థాయి ఎంపికల కోసం క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

## కీసర ఫోటోగ్రఫీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### నర్సింగ్‌రావు అధ్యక్షుడు - మహిపాల్ ప్రధాన కార్యదర్శి



కీసర మండల ఫోటోగ్రఫీ నూతన కమిటీ

కీసర,మేజర్ న్యూస్ (జూన్ 25): రామలింగేశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కీసర మండల కమిటీకి నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా జరిగిన సమావేశంలో కమిటీ సభ్యుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పి. నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా బి. మహిపాల్ ఎంపికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్, మధుసూదన్, ఉపాధ్యక్షులుగా బి. భరత్, ఎం. శ్రీకాంత్,కోశాధికారిగా జి. ప్రసాద్,జాయింట్ కార్యదర్శులుగా సిహెచ్. నరేష్, రాజశేఖర్ రెడ్డిలు బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా కిరణ్, బాలరాజ్, ప్రవీణ్, అఫ్జల్ పాషా ఎంపికయ్యారు. సలహాదారులుగా లింగం, జి. నరసింహారెడ్డి, సిహెచ్. శేఖర్, టి. రాజు, సిహెచ్. మహేష్‌లను నియమించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..“ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫర్‌ల సమస్యల పరిష్కారం, వృత్తి అభివృద్ధి, సభ్యుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తాం. సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శేఖర్, రాజు, నరేష్, విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోండి

## పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసిన షర్ఫుద్దీన్ హామేద్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 25):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నడుస్తున్న, కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టిజిపిసిబి) అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం (పిసిబి) చీఫ్ ఇంజనీర్ (సిఈ) ని కలిసి సమస్యను వివరించారు.జల్ పల్లి మున్సిపాలిటీలో అనధికారికంగా నడుస్తున్న పలు పరిశ్రమలు పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయని, స్థానిక ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని షర్ఫుద్దీన్ హామేద్ ఆరోపించారు. ఈ పరిశ్రమలు నిబంధనలను ఉల్లంఘిస్తూ, కాలుష్య నియంత్రణ చర్యలను పాటించ కుండా కొనసాగు తున్నాయని, వీటిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజల సంక్షేమం కోసం పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకమని, అక్రమ పరిశ్రమలను నియంత్రించడంలో అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. టి.జి.పి.సి.బి చీఫ్ ఇంజనీర్ ఈ ఫిర్యాదును సీరియస్‌గా పరిగణిస్తామని, త్వరలోనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యపై స్థానికంగా అవగాహన కల్పించేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ నాయకులు మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు షర్ఫుద్దీన్ హామేద్ తెలిపారు. జల్ పల్లి ప్రాంతంలో పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.



## జిల్లేడు- చౌదరి గూడెం మండల కేంద్రములోనే పోలీస్ స్టేషన్‌ను నూతనంగా నిర్మించాలని మండల జే ఏ సి ధర్నా



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:25): బుదవారం నాడు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ మండల కేంద్రము లో నీ పోలీస్ స్టేషన్ ను ఎందుకు లాల్ పహాడ్ కు మారుస్తున్నారని ఆయన అన్నారు. అధికారం మా చేతుల్లో ఉంది అని మేము అధికారంలో ఉన్నాం మేము ఎక్కడైనా నూతన పోలీస్ స్టేషన్ ను నిర్మిస్తామని వాల్లుఅనుకుంటున్న రని ఆయన అన్నారు. ఇక్కడినుండి పోలీస్ స్టేషన్ ను కధలనియమని, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ రోజు అభిప్రాయ సేకరణ జరిగిందని ఆయన తెలిపారు. మాది ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజల మధ్యనుండి, గ్రామాల మధ్యనుండి తీసుకుని ఎక్కడో ఉన్న లాల్ పహాడ్ లో నిర్మిస్తామని చెప్పడానికి ఎలా నోరువస్తుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు మాట్లాడుతూ మా బి ఆర్ ఎస్ ప్రభుత్వం గతంలోనే పోలీస్ స్టేషన్ కు ఎకరం భూమి కేటాయించిందని ఆయన తెలిపారు. అదే స్థలంలో నే పోలీస్ స్టేషన్ ను నూతనంగా నిర్మించాలని ఆయన తెలిపారు. ఈ క్కడ మండలాన్ని ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజల కు అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా రాని మాజీ సి ఎం. కే సి ఆర్ మండలాలను ఏర్పాటు చేశారు అని ఆయన అన్నారు. మండలంలో నీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రము లో నే ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాములు. బంగారు రామచంద్రయ్య. మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్. మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్. కొండి యాదయ్య. దిమా గణేశ్. మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు. దిమా దులయ్య. జబ్బార్. మైనారిటీ పాఠశాల చైర్మెన్ అజ్మరి. మాజీ కో ఆప్షన్ మెంబర్ కోనేరు నర్సింగ్ రావు. వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.



# తుక్కుగూడలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్



మహేశ్వరం మేజర్ న్యూస్( జూన్ 25, ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా బుధవారం 24వ రోజు తుక్కుగూడ పురపాలక సంఘంలోని మార్కెట్ యార్డులో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్ట్రీట్ వెండర్స్ ఎస్‌హెచ్‌జి మెంబర్స్‌తో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. స్ట్రీట్ వెండర్స్ ఎస్‌హెచ్‌జి మెంబర్స్ ప్లాస్టిక్ వాడకుండా ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్టాల్స్ నందు స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ రకాల ఫుడ్ పదార్థాలు జొన్న రొట్టెలు, పునుగులు, మిర్చి, వడ, సమోసాలు, పిండి వంటలు భక్షాలు, స్వీట్స్ లడ్డులు, నువ్వుల లడ్డులు, టిఫిన్స్ రాగి దోశ, వడ, బొండా, బిర్యానీ, వెజ్ బిర్యానీ తయారు చేసి అట్టి స్టాల్స్ లో అమ్మడం ద్వార సుమారు రూ 12,000/- వచ్చినవి. అనంతరం తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలోని 10 వార్డులో తడిచెత్త, పొడిచెత్త వేరు చేయుట , సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం,తడిచెత్త, పొడిచెత్త వేరు వేరు వేరు చేసి పురపాలక సంఘ వాహనాలకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వాణి , మల్లేష్ ,స్ఫూర్తి, శ్రీహరి, వార్డు అధికారులు, ప్రశాంత్, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, బిల్ కలెక్టర్స్, సానిటేషన్ జవాన్స్ పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



శంకర్పల్లి మెజర్ న్యూస్(జూన్ 25) ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ల ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని అన్నారు. ప్రతి పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ ద్వారా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి అందుతున్నాయని అన్నారు. శంకర్ పల్లి లో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్ధిదారులకు 22,02,552 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 9,60,000 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, తాసిల్దార్ సురేందర్, నాయకులు గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్‌జీవో కృషి

### –టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 25) : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్‌జీవో సంఘం నిరంతరం కృషి చేస్తుందని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. బుధవారం చేవెళ్లలోని అట్లాస్ మినీ హాల్‌లో టీఎన్‌జీవో తాలూకా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్ధగణాంక ఐసీడీఎస్ శాఖల్లో పోస్టుల ఏర్పాటుల్లో టీఎన్‌జీవో కీలకపాత్ర పోషించిందన్నారు. సీపీఎస్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. సంఘం బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, మెడికల్ బిల్లు ఇప్పటికే పూర్తి చేశామని, జీపీఎఫ్ బిల్లులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. ఆర్థిక సమస్యలున్న ప్రభుత్వం పెద్ద మనస్సుతో డీఏ ఇచ్చిందని, త్వరలో మిగిత సమస్యలు కూడా పరిష్కరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టీఎన్‌జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజిబ్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మణ్, శివకుమార్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్‌పాషా, చేవెళ్ల తాలూకా అధ్యక్షప్రధాన కార్యదర్శి శివకుమార్, జ్యోతి, డివిజన్ కోఆర్డినేటర్ కె.శేఖర్, టీఎన్‌జీవో పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 25):ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న మహిళ ఇంటి నుండి బయటికి వెల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం, తుక్కుగూడ ప్రాంతానికి చెందిన జెరుప్లా సీత 5వ కుమార్తె జెరుప్లా రజిత(26) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. ఈనెల 25న మధ్యాహ్నం 1: గంటలకు రజిత తుక్కుగూడలోని తన ఇంట్లో మొబైల్ ఫోన్ వదిలి, ఇంటి నుండి బయటికి వెల్లి తిరిగి రాలేదు. దీంతో జెరుప్లా సీత తన కూతురు రజిత గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన కూతురు లంబాడి, తెలుగు, హిందీ భాషలు మాత్రమే మాట్లాడుతుందని, ఇంటి నుండి బయలుదేరే సమయంలో నలుపు రంగు ప్యాంటు, తెలుపు రంగు టాప్ ధరించిందని పోలీసులకు ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## గుంతల మయంగా కాలనీ రోడ్లు మొరం పోయించి మరమ్మతు



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (జూన్ 25) : మండల పరిదిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలోని విద్యానగర్ కాలనీలో రోడ్డు గుంతల మయంగా మారి చాలా రోజు లుగా కాలనీ వాసులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోం టున్నారు. గత కొంత కాలంగా ప్రభుత్వ అధికారులకు, గ్రామ నాయకులకు మొరపెట్టుకున్న స్పందించిన పాపాన పోలేదు. గ్రామానికి చెందిన మొకురాల అశోక్ గౌడ్ కాలనీవాసుల ఇబ్బందులు తెలుసుకుని మానవతా దృక్పథంతో కాలనీ రోడ్డు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొరం పోయించి మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఎన్నో రోజుల సమస్యకు పరిష్కారం లభించినందున కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు ఎట్టి రాజు, ఏదుల శరత్ చంద్ర, ఏదుల అనిల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన గోకరి సురేష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 25)బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ వార్డు అరుణోదయ కాలనీ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకారి సురేష్ గౌడ్ బుధవారం కాంట్రాక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

## 20 కేసులలో నిందితుడు




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 25) : భగవంతుడి దర్శనార్థం బార్యా భర్తలు ద్విచక్రవాహనంపై వెలుతుండగా వారిని వెంబడించి భార్య మెడలో ఉన్న పుస్తెలతాడును దొంగిలించిన కేసులో షాద్‌నగర్ పోలీసులు అంతరాష్ట్ర దొంగను పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. బుదవారం పట్టణ సిఐ విజయ్‌కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం ఫరూక్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన నలపురం అనసూయ తన భర్త బల్వంతరెడ్డి ద్విచక్ర వాహనంపై ఈ నెల 11న రామేశ్వరం ఆలయానికి దర్శనార్థం బయలుదే రింది. అయితే వారిని గమనిస్తూ మరో ద్విచక్ర వాహనంపై వెంబడించిన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మహేంద్ర రాస్తోగి, చంద్‌బాబులు హాజిపల్లి గ్రామ శివారులో ముందు వెలుతున్న బైక్‌ను దాటుతూ అనసూయ మెడలో ఉన్న పుస్తెలతాడును దొంగిలించి పరారయ్యారు. ఈ విషయమై అనసూయ అదేరోజున షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంబించారు. సాంకేతిక ఆధారాల సహాయంతో సీసిఎస్ శంషాబాద్, షాద్‌నగర్ పోలీసులు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో అనుమానితుడిగా బావిస్తున్న మహేంద్ర రాస్తోగిని అరెస్టు చేసి విచారించగా నేరాన్ని అంగీకరించాడు. మహిళలను గమనిస్తూ వారిని అనుసరించి వారి మెడలో ఉన్న బంగారు గోలుసులను తస్కరిస్తామని పోలీసులకు తెలిపారు. నిందితులు కర్నూల్, మహబూబ్‌నగర్, షాద్‌నగర్, అల్వాల్, బాచుపల్లి, అదిలాబాద్, విజయనగరంప్రాంతాలలో మహిళల మెడలో నుండి బంగారు గొలుసులను దొంగిలించినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో నిందితుడు మహే ంద్ర రాస్తోగిపై బైక్, చైన్ దొంగతనం, గంజాయి, మర్డర్, ఆయుదాలకు సంబంధించి 20 కేసులు నమోదు అయ్యాయి. దొంగతనానికి పాల్పడ్డ నిందితుడు మహేంద్ర రాస్తోగి నుండి ద్విచక్ర వాహనంతో పాటు మొబైల్‌ఫోన్‌ను స్వాదీనం చేసుకుని బుదవారం రిమాండ్‌కు తరలించారు. కాగా మరోక నిందితుడు చంద్‌బాబు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శంశాబాద్ డిసిపి రాజేశ్, అడిషనల్ డిసిపి పూర్ణచందర్, సైబరాబాద్ క్రైమ్ డిసిపి ఎల్‌సి నాయక్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పవన్, సిసిఎస్ ఎస్ఐ అవినాష్ బాబు, షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ పర్యవేక్షణలో పట్టణ సిఐ విజయ్‌కుమార్ ఆద్వర్యంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, క్రైమ్ డిఎస్ఐ శివారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ బాల్‌రాజ్, కానిస్టేబుల్‌లు కరుణాకర్, మోహన్, జకీర్, రాజు, రఫీలు కేసును చేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వారికి ఉన్నతాధికారుల చేతుల మీదుగా తగు రివార్డులు అందించడం జరుగుతుందన్నారు.

# వెస్ట్ అండ్ కాలనీలో కోట్ల రూపాయల విలువైన పార్కు స్థలం కబ్జా

▶▶ పట్టించుకోని బి జె ఎం సి అధికారులు ▶▶ 400 గజాల పైన ఉండే స్థలం నేడు 100 గజాలు కూడా లేకుండా పోయింది స్థానికుల ఆవేదన





గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 25) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెస్ట్ అండ్ కాలనీ లోని పార్క్ స్థలాన్ని కాపాడాలని స్థానికులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తమ కాలనీ ని హెచ్ఎండిఏ అనుమతులతో పూర్తిగా నియమ నిబంధనలతో లేఅవుట్ చేశారన్నారు. హెచ్ ఎండిఏ అనుమతులు ఉన్నావని తామంతా కలిసి ఈ ప్రాం తంలో స్థలాలను కొనుగోలు చేశామని వెల్లడించారు. హెచ్ఎండిఏ నిబంధనల ప్రకారం వెస్ట్ అండ్ కాలనీకి 5 పార్కు స్థలాలను కేటాయించారు. ఇందులో ఒక స్థలంలో దేవాలయం నిర్మాణం చేపట్టగా. మరొక స్థలంలో కార్పొరేషన్ అధికారులు పార్కును ఏర్పాటు చేశారు. మిగిలిన 3 పార్క్ స్థలాలలో ఒక పార్క్ స్థలంలో కొంతమంది పేదలు పూరి గుడిసెలు వేసుకోగా. మరొక పార్క్ ను ఆ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టుకున్న వారు కొద్దిగా కబ్జా చేసి మిగతా స్థలంలో కారు పార్కింగ్ లకు వినియోగించుకుంటున్నారు. చివరగా మిగిలిన పార్క్ స్థలం ఎవరికి కనిపించని ప్రాంతంలో ఉండడం వలన ఇదే అదునుగా చూసుకుని కొంతమంది ఎవరికి తోచిన విధంగా వారు కబ్జా చేసుకొని నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. సుమారుగా 400 గజాల పైన ఉండవలసిన పార్కు స్థలం నేడు 100 గజాలకు కుచించక పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో గజం స్థలం లక్షల్లో ఉండడం వలన బహిరంగ మార్కెట్ లో 3 కోట్ల రూపాయల వరకు ఉంటుందని సూచించారు. ఇంత విలువైన పార్కు స్థలాన్ని అధికారులు కాపాడి తమ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా పార్కును అభివృద్ధి చేయాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణతో కాలనీలు ఉండాలి

★న్యూ గాయత్రి నగర్ లో బిజెపి నాయకులు మొక్కలు నాటారు ★156,157 బూతు అధ్యక్షుల నేతృత్వంలో కార్యక్రమం విజయవంతం





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 25): జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా 156,157 బూతు అధ్యక్షులు సత్యనారాయణ, సునంద నేతృత్వంలో మొక్కలు నాటే కార్యక్రమం విజయ వంతమైంది. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో న్యూ గాయత్రి నగర్లో జన సంఘ సంస్కర్త నిర్వాహకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఎం ఎం సి లో 156,157 బూతు అధ్యక్షులు సత్యనారాయణ సునంద నేతృతంలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి అదేవిధంగా మీర్ పేట్ నూతన సెక్టార్2 తులసి ముఖేష్ ముత్రాజ్ పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుల ప్రభాకర్, సోమేశ్వర్, గాజుల మధు, సత్తయ్య, సుధాకర్, శ్రీనివాస్, మహాజన వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,హైందవి అనిల్, ఎమినేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగంలో అంతరాయం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 25):నేడు విద్యుత్ వినియోగంలో అంతరాయం ఉంటుందని, పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. రాజీవ్ గాంధీ 11 కే వి ఫీడర్ నిర్వహణలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు రాజీవ్ గాంధీ నగర్, ఓమర్ కాలనీ, హార్డ్ వేర్ పార్క్ ప్రాంతాలలో విద్యుత్ వినియోగంలో అంతరాయం ఉంటుందన్నారు. అలాగే జల్ పల్లి 11 కే వి ఫీడర్ లో మరమ్మత్తుల కారణంగా 3:గంటల నుండి సాయంత్రం 5:గంటల వరకు జల్ పల్లి గ్రామం, 9 ఎకరాలు, పటేల్ కాలనీ, బేవర్లి వెంచర్, మల్లికార్జున కాలనీ, అద్నాన్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ వినియోగంలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ మేరకు ఆ ప్రాంత ప్రజలు సహకరించాలని ఏఈ ఎల్ వి సత్యనారాయణ కోరారు.

# పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కమిషనర్‌కు వినతి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 25) : మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం అమలు చేసి రూ. 25 వేల వేతనంతో పాటు కార్మికుల ను పర్మినెంట్ చేయాలనీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కమిషనర్ శంకర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందజేశారు. అనంతరం సక్రు నాయక్ మాట్లాడుతూ. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేసి 25వేల రూపాయలు ఇవ్వాలని మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలను వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పనిచేస్తున్న కార్మికులకు ఇచ్చే కిట్లు సబ్బులు, షాంపూలు, నూనె ,చీపుర్లు, బట్టలు, సాక్సులు, కుట్టుకుళ్ళను వెంటనే ఇవ్వాలని కోరారు. కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశారు.వినతి పత్రం అందజేసి వారిలో మొగులయ్య, విజయ, వెంకటమ్మ, లక్ష్మమ్మ, పెంటయ్య, రాములు, మహేందర్, శ్రీను, మహేష్, ప్రశాంత్, విజయ్ కార్మికులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దుదాం :ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 25) మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటి సర్వే చేపట్టి 15 సంవత్సరాలు నిండిన నిరక్షరాశులను గుర్తించి అక్షరాస్యతను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ. మండలంలో అడల్ట్ లిట్రసి రేట్ పెంచడానికి న్యూ ఇండియా లిట్రసి ప్రోగ్రాంలో భాగంగా జిల్లా అడల్ట్ మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సహకారంతో అక్షరాస్యతపై శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు ఆమె వివరించారు. ఎస్ హెచ్ జి, మహిళలు మరియు సీసీలు మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటి సర్వే చేపట్టి 15 సంవత్సరాలు నిండిన నిరక్షరాశులను గుర్తించి అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆమె చెప్పారు. పదిమందికి ఒక వాలంటీర్స్ తో సర్వే చేపట్టి నిరక్షరాశులను గుర్తించాలని డిజిటల్ లిట్రసి పెంపొందించడానికి ఈ సర్వే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఐకెపి, మరియు విద్యాశాఖ, సహకారంతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టవచ్చు అని అదేవిధంగా గ్రామాలలో ఉన్న ఉపాధి హామీ వెజ్ సీకర్స్, రైతులు మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి యాప్ లో నమోదు చేయించాల్సిందిగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాండు, జిహెచ్ఎం రామలక్ష్మి, ట్రైనర్ సంతోష, ఐకెపి ఎపిఎం దేవి, వివిధ క్లస్టర్ సిసిఎస్, స్కూల్ అసిస్టెంట్లు, టీచర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన బీసీ కులాల అసోసియేషన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: బుధవారం ఉదయం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌రోవి తెలంగాణ 26o1 బీసీ కులాల అసోసియేషన్ ఆధ్వర్యంలో కలిసి తెలంగాణలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ జాబితాలను తొలగించిన 26o1 బీసీ కులాలను తిరిగి మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలని ఈ విషయంపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మీ సమస్యను రేవంత్ రెడ్డి గారికి తెలియజేస్తానని మీకు న్యాయం జరిగే వరకూ మీతో కలిసి ప్రయాణం చేస్తానని అసోసియేషన్ సభ్యులందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కూడా పాల్గొన్నారు అలాగే ప్షాలిన శ్రీశైలం గౌడ్ కూడా ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేటట్టు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యేకు , ఎమ్మెల్యే కునమానేని సాంబశివరావుకు బీసీ రిజర్వేషన్ సమస్యలను వివరించారు.